epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 131 | 02-08-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00




TELANGANA RISING
CURE - PURE - RARE

## భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర

# అభివృద్ధికి కొత్త రన్‌వే



- స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఏపి అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం

2

స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు.



## కొత్త శిఖరాలకు

# తెలంగాణ ఆర్థికాభివృద్ధి

**తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక**
**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు.

వార్త 2లో

## రికార్డు స్థాయిలో వాణిజ్య పన్నుల ఆదాయం

హైదరాబాద్,

తెలంగాణ వాణిజ్యపన్నుల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. గత నెలలో జీఎస్టీ, వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ కలిపి రూ.7,865 కోట్లు వసూలైంది. ఇది రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చరిత్రలోనే అత్యధిక ఆదాయం. గతేడాది జులైతో పోలిస్తే 19శాతం వృద్ధి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.5,819 కోట్లు వసూలయ్యాయి. జీఎస్టీ వృద్ధి రేటులో హరియాణా తర్వాత రెండో స్థానంలో తెలంగాణ ఉంది. దేశవ్యాప్తంగా జులైలో జీఎస్టీ వసూళ్లు 10శాతం వృద్ధి సాధించగా.. తెలంగాణలో మాత్రం 19శాతం నమోదైంది.

## సోషల్ మీడియాతో పాత్ర

# మరువలేనిది



వార్త 2లో

యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## థింసా నృత్యం నన్ను కదిలించింది

### ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ పోస్ట్

న్యూఢిల్లీ,



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతూ 13 వేల మంది గిరిజన విద్యార్థినిలు, మహిళలు థింసా నృత్యం చేశారు. థింసా నృత్యంపై ప్రధాని మోదీ శనివారం మధ్యాహ్నం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. '13 వేల మంది చేసిన థింసా నృత్యం నన్ను కదిలించింది. ఈ అపూర్వ స్వాగతం ఏపీ ప్రజల ఆత్మీయతకు ప్రతీక.



## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై

# సెలక్ట్ కమిటీ చర్చ

వార్త 2లో



## క్షమాపణలు కాదు...కేసుల

# ఎత్తివేతపై మాట్లాడండి

వార్త 2లో



## భద్రాచలం వద్ద

# నిలకడగా గోదావరి

2

- 56 అడుగులకు చేరిన నీటిమట్టం
- భద్రాచలం చుట్టుపక్కల చేరిన వరదనీరు
- అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల

## ఆపరేషన్ ముస్కాన్‌తో పిల్లలకు విముక్తి

**వెట్టి, బిక్షాటనల నుంచి 644మంది బాలలకు రక్షణ**

హైదరాబాద్,

సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసింది. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసులు.. మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. వీరిలో 644 మంది బాలురు, 20 మంది బాలికలు ఉన్నారు. ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 162 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన 502 మంది చిన్నారులను గుర్తించారు. ఆపరేషన్‌లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను, ర్యాగ్ పికింగ్‌తో, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

# కొత్త శిఖరాలకు తెలంగాణ ఆర్థికాభివృద్ధి

## తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిక

## సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ఆర్థికాభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, గతేడాదితో పోలిస్తే రూ.38,900 పెరిగిందని ఆయన వెల్లడించారు. ఒకే ఏడాదిలో 10.23 శాతం వృద్ధి నమోదు చేయడం తెలంగాణ ఆర్థిక వృద్ధికి నిదర్శనమని అన్నారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని పేర్కొంటూ.. పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థిక వృద్ధి కారణంగానే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విధానపరమైన పాలన, పారదర్శక నిర్ణయాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ అభివృద్ధి ఫలాలు ముఖ్యంగా మహిళలు, రైతులు, యువతకు చేరుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దంలో నెలకొన్న నిరాశను తొలగించి ప్రజల్లో కొత్త ఆశావాదాన్ని నింపామని, తెలంగాణను దేశంలో అభివృద్ధికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న సంవత్సరాల్లో మరిన్ని పెట్టుబడులు, ఉపాధి అవకాశాలతో తెలంగాణ మరింత పురోగతి సాధిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

## బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

## విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.




# భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

## స్వర్ణాంధ్ర విజన్–2047 సాకారానికి కీలకమైన రోజు

## నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి

## చంద్రబాబు విజన్‌తో ఏపి అభివృద్ధిలో పరుగెడుతోంది

## 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం

## విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం

## భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోదీ

## పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం

విజయనగరం, అక్షరకలం ప్రతినిధి

స్వర్ణాంధ్ర విజన్–2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం.






2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభించారు. రూ.27 కోట్లతో పెంచలకోన–ఎర్రపాడు హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ–4, రూ.933 కోట్లతో ఖమ్మం–దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ–5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# క్షమాపణలు కాదు...కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

## ప్రధాని మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీనిబిజీస ఓజీనిబిజీస ÷ఔసనీబి၊బబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# అప్పుల బాధ తట్టుకోలేక వ్యాపారి ఆత్మహత్య

హైదరాబాద్,

నగరంలోని మల్లాపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వ్యాపారంలో వచ్చిన నష్టాలు, రోజురోజుకూ పెరుగుతున్న అప్పుల భారం తట్టుకోలేక ఓ కూరగాయల వ్యాపారి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. సమాచారం అందుకున్న నాచారం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త బాధ పడటం చూడలేకపోయిన భార్య.. ఆయనకు ఆర్థికంగా సాయం చేసేందుకు తీవ్రంగా యత్నించింది. డబ్బును సర్దుబాటు చేసుకుని ఇంటికి తిరిగి వచ్చేలోపు ఈ దారుణం జరిగిపోయింది. తన భర్త అప్పుల భారం తట్టుకోలేకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడని నాచారం పోలీస్ స్టేషన్‌లో మృతుని భార్య ఫిర్యాదు చేసింది. చేతికి డబ్బులు అంది భర్త కష్టాలు తీరుతాయనుకున్నలోపే ఇలా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

# భద్రాచలం వల్ల నిలకడగా గోదావరి

## 56 అడుగులకు చేరిన నీటిమట్టం

## భద్రాచలం చుట్టుపక్కల చేరిన వరదనీరు

## అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం,

భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం–వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇక, చర్ల మండలం వీరాపురం ఇసుక ర్యాంపును గోదావరి వరద చుట్టుముట్టింది. అక్కడి గోదావరి పాయలోని ఇసుక ర్యాంపులో లారీ డ్రైవర్లతోపాటు 46 మంది ర్యాంపు సిబ్బంది చుక్కుకుపోయారు. లారీలు కూడా అందులోనే ఉన్నాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు.. రెస్క్యూ బృందాలను రంగంలోకి దింపారు. ఆ బృంద సభ్యులు యంత్రాలు, తెప్పలపై వెళ్లి ర్యాంపు సిబ్బందిని, డ్రైవర్లను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అయితే, ర్యాంపు సిబ్బందిని రక్షించేందుకు తెప్పపై వెళుతున్న చర్ల సీఐ రాజువర్మకు తృటిలో ప్రమాదం తప్పింది. వరదలో కొద్దిదూరం వెళ్లాక తెప్ప తిరబడింది. దీంతో సీఐ చాకచక్యంగా అదే తెప్పను పట్టుకొని సురక్షితంగా ఒడ్డుకు చేరారు. అయితే, గోదావరి వరదల నేపథ్యంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బలగాలను ఉన్నతాధికారులు రంగంలోకి దింపారు. భద్రాద్రి కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట సహా ఇతర ఉన్నతాధికారులందరూ భద్రాచలంలోనే ఉండి వరద ఉధృతిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. పరీవాహకంలో ఉన్న పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో 49 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. గోదావరి వరదల కారణంగా భద్రాచలం–వెంకటాపురం మార్గంలో వివిధ గ్రామాల్లోకి, రహదారులపైకి వరద నీరు చేరింది.

అక్షరకలం

# జైల్ భరో ను జయప్రదం చేయండి



**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి:కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఆగస్టు 10న జరగనున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర పిలుపునిచ్చారు. సింగరేణి మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జనరల్ బాడీ సమావేశం యూనియన్ మండల కార్యదర్శి అనగా రాంబాబు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా ప్రజా ఉద్యమాలు జరగాలని అప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు కు ఎంతో నష్టం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అప్పుడే కార్మికుల హక్కులు కాపాడబడతాయని ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కార్పోరేట్ల దోపిడీకి కార్మికులను గురి చేయడం దుర్మార్గమని ఇది ప్రజా ప్రభుత్వం కాదని భారత రాజ్యాంగాన్ని అనుసరించి పాలించే చట్టబద్ధ ప్రభుత్వం కాదని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేరు మార్చి 125 పని దినాలనే పేరుతో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు అనే పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్నదని దీనిలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర పేదలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. రైతు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులు నడ్డి విరిచి వారి పోరాటానికి బెదిరిపోయి క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తూ చెప్పిన కనీస మద్దతు ధర చట్టం ఇంతవరకు చేయలేదని ఇది రైతులను మోసం చేయడమేనని అది కాకుండా కొత్తగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రీఛార్జ్ రూపంలో నీరు వాడుకొని రైతులపై పన్ను భారాలు వేయడానికి విద్యుత్ చట్టాన్ని తెస్తున్నదని ఇది ముమ్మాటికి రైతు నల్ల చట్టాల అమలులో భాగమేనని,ఈ కారణంగా పేదలకు అందుతున్న ఉచిత విద్యుత్తు మృగ్యమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం విషయంలో న్యాయ పోరాటం చేస్తామనడం మరియు విద్యుత్ చట్టం అమలుకు కేంద్రంపై పోరాడకుండా కొత్త డిస్కములు ఏర్పాటు చేయడం వంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి సాగిలపడినని విమర్శించారు.ఈ సమస్యల వల్ల భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆ విధానాలను వెనుకకు తీసుకునే విధంగా ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కే నరేంద్ర పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు ముక్క సీతారాములు,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు గజ్జల శ్రీనివాస్, ఆధర్ల ఉపేందర్, నారాయణ,వెంకటేశ్వర్లు, రమేష్, చిలుముల కిరణ్, హరియా, దండేపల్లి చంద్రరావు మరియు బిల్డింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే రక్షణ కవచం -- జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లేనినా.

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,:-**



బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ఆ తర్వాత మరో సంవత్సరం పాటు తల్లిపాలు ఇవ్వడం తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణకు రక్షణ కవచం లాంటిదని జిల్లా సంక్షేమ అధికారిని జె స్వర్ణలత లేనినా పేర్కొన్నారు. స్థానిక భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ లోని తల్లి పాలిచ్చే గదిని లాంఛనంగా ప్రారంభించి బాలింతలకు తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని మాట్లాడుతూ ప్రసవించిన మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రారంభించేలా తల్లులకు సహకారం అందించాలని, తల్లిపాలే నవజాత శిశువును అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని, బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించడం, ఈ ఆరు నెలల్లో బిడ్డ ఎదుగుదల మరింత అభివృద్ధికి అవసరమైన పోషకాలన్ని తల్లిపాలలోని లభిస్తాయని, ఇలాంటి ఇతర పదార్థాలు తినిపించకుండా, త్రాగించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే తల్లి బిడ్డల ఆరోగ్య భద్రత ఉంటుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా బిడ్డ పుట్టిన వెంటనే తేనే, పంచదార లాంటి మూఢనమ్మకాలు నమ్మకుండా ముర్రుపాలె ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అర్బన్ సిడిపిఓ, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా సాధికారిత జిల్లా బృందం, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఉప్పొంగుతుంటే ఇసుక ర్యాంపులు వారు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పట్టించుకోని టీఎస్ఎండిసి పిఓ కలెక్టర్.

**అక్షర కలం / భద్రాచలం**

అసలు ఈ జిల్లాలో అధికారులు ఉన్నారాలేరాసిపిఐఎంఎల్.న్యూడెమోక్రసీ సూటి ప్రశ్న చర్ల మండలం వీరాపురం గ్రామంలో ఇసుక ర్యాంపు లారీలు గోదావరిలో ఇరుక్కుపోయి లారీ డ్రైవర్లు 40 మంది,20 మంది ప్రజలు ఇసుక ర్యాంపుదగ్గరవరదల్లో ఇరుక్కుపోయితుటిలోప్రానాలనుండి బయటపడ్డారనితక్షణమేజిల్లాఅధికారులు స్పందించి ఇసుక ర్యాంపులపై చర్యలు తీసుకోవాలనిసిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీపార్టీభద్రాచలండివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా తీవ్రమైన వర్షాలుకురుస్తుంటేపైనుండితీవ్రమైన వరదలువచ్చిగోదావరిఉప్పొంగుతుంటే



ఇక్కడఉన్నటువంటివ్యాపార వర్గాలు పాలకులు ప్రజల ప్రాణాలతో కార్మికులప్రాణాలతోచెలగాట మాడుతున్నాయనిఆ యనఅన్నారు.గోదావరి ఉప్పొంగి ప్రభుత్వాలు మొదటి హెచ్చరిక రెండో ప్రమాద హెచ్చరిక ప్రకటించిన వీరి వ్యాపార వర్గానికి నష్టంరాకుండాఅధికారు లఅండదండలతో పాలకవర్గాల తొత్తులుగాఇక్కడ ఉన్నటువంటి ఇసుక ర్యాంపు వారు ప్రజలనివరదలలోఇసుకతీసేవిధంగా లారీలను ఇసుకలోకి పంపడంతో అనేకమంది ప్రాణాప్రాయం లోకి నెట్టపడ్డారు.అయినావారుప్రాణాలతోబయటపడ్డఆపకుండామళ్లీఇసుక ర్యాంపులను మొదలుపెట్టారు ఇది ఎక్కడఅన్యాయంఇదిఎవరికిఉపయోగపడేవిధంగాఇక్కడఅధికారులు చేస్తున్నారుఅనిముసలి.సతీష్,ప్రశ్నించారు. ఒకపక్క పిఓ గారుఫారెస్ట్ భూములు సర్వేచేసివెళ్లిపోలీసులను పంపించి ఆదివాసి ప్రజలపై అక్రమ కేసులు పెడుతూ ఉంటే 2024 23 అని పేరుతోటి కేసుల్నినమోదుచేస్తూ ఉంటే పిఓ పట్టించుకోరు.మరోపక్క వరదలు వచ్చి ఇసుక ర్యాంపులలో డ్రైవర్లుప్రజలుప్రాణాలతోఇ రుక్కుపోతేనిబంధనలకువిరుద్ధంగావ్యవహరిస్తుంటేఇక్కడఉన్నటువంటిటీఎస్ఎండిసి జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు ఎవరూ పట్టించుకోరు అసలు ఈ జిల్లాలో అధికారుల పరిపాలన కొనసాగుతుందా లేదా వారు పనిలో ఉన్నారా లేదా వీళ్ళు ప్రజలపక్షానఉన్నారాలేకపోతేవ్యాపార వర్గాల పక్షాన ఉన్నారాఅనేదిఅర్థం కావడం లేదు.ప్రధానంగా భద్రాచలం డివిజన్లో అధికారుల ఊసే లేదు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.

# ఎస్సీ కాలనీ ప్రజల కల్వర్ట్ మరియు రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎస్సీ వాడ ప్రజల కోరిక మేరకు కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షలు మంజూరు చేయించిన మాజీమంత్రి హరీష్ రావు

**అక్షర కలం సిద్దిపేట ఆగష్టు 01:**



చిన్నకోడూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. స్థానికుల విజ్ఞప్తి మేరకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చొరవతో కల్వర్టు మరియు సీసీ రోడ్డు నిర్మాణం కోసం వా. జ. కంపోనెంట్ నిధుల ద్వారా రూ.60 లక్షలు మంజూరు చేయించినట్లు గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాముని శ్రీనివాస్ మరియు ఉమేష్ చంద్ర తెలిపారు.శనివారం సంబంధిత ఇంజినీర్తో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి హరీష్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. చిన్నకోడూర్ గ్రామ అభివృద్ధికి కూడా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.బ్రాహ్మణుల చెరువు నుంచి అమ్మగుంట వరకు ప్రవహించే నీటి కాల్వ కారణంగా ఎస్సీ కాలనీ ప్రజలు, రైతులు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారని తెలిపారు. ఇట్టి పనులు ప్రస్తుతం టెండర్లు పూర్తయి, నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ ప్రజలు, రైతులు మరియు గ్రామస్థులు హరీష్ రావుకుహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరలో పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కర్నే కన్నారెడ్డి, పంపరి కనకయ్య, తడకమడ్ల శ్రీకాంత్, కొలను రఘువర్మ, టేకు తిరుపతి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, కొలను రమేష్, మన్నె ఆనంద్, ఎలుక నవీన్, బైండ్ల రామ్ బాబు, పిట్ల ప్రేమ్ చంద్, దేశెట్టి స్వామి తదితర స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియకు ఆగస్టు 10 వరకు గడువు పొడిగింపు....

**అదనపు సమయాన్ని నాణ్యత పెంపునకువినియోగించాలి.**

**భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్**

**ఎస్ఐఆర్ అమలుపై రంగారెడ్డి జిల్లా అధికారులతో సమీక్ష**

**జిల్లా కలెక్టరేట్లో సమావేశం -- అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన**

**అక్షర కలం :రంగారెడ్డి**

భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమానికి ఆగస్టు 10 వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో, లభించిన అదనపు సమయాన్ని పూర్తిగా నాణ్యత పెంపునకు వినియోగించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు.శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం అమలుపై సమీక్షా సమావేశానికి హాజరైన భారత ఎన్నికల సంఘం కార్యదర్శికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి ఘన స్వాగతం పలికారు.

సమీక్షా సమావేశంలో భారత ఎన్నికల సంఘం కార్యదర్శి మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది చేసిన కృషిని అభినందించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంచాయని ప్రశంసించారు. ప్రారంభంలో రాష్ట్ర సగటుతో పోలిస్తే డిజిటైజేషన్ వేగం తక్కువగా ఉండటంతో పురోగతిని సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల సంఘం అదనంగా ఏడు రోజుల గడువు కల్పించిన నేపథ్యంలో, ఇప్పటికే డిజిటైజ్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు, ఫోటోలు, పత్రాల అప్లోడ్ తదితర అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్ధారించాలని సూచించారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యతను ధృవీకరించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్న చోట వాటినే పోలింగ్ కేంద్రాలుగా వినియోగించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రైవేట్ భవనాలను ఉపయోగించాలని స్పష్టం చేశారు. మరణించిన, చిరునామా మార్చుకున్న లేదా గుర్తించలేని ఓటర్ల వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి కుటుంబ సభ్యులు, స్థానిక సమాచారం ఆధారంగా పూర్తిస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో వచ్చే అభ్యంతరాలు, నోటీసుల సంఖ్య తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరమైతే అదనపు సహాయ ఎన్నికల నమోదు అధికారులను నియమించి పనిభారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు గుర్తించలేకపోతున్నామని, బీఎల్వోలు అందుబాటులో లేరనే ఫిర్యాదులు ఎన్నికల సంఘానికి వస్తున్నాయని పేర్కొంటూ, అలాంటి సందర్భాల్లో బీఎల్వోలు ప్రజలకు పూర్తి సహకారం అందిస్తూ అవసరమైన దరఖాస్తులు స్వీకరించి ఎన్నికల ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్న తీరు సంతృప్తికరంగా ఉందని, ఇదే ఉత్సాహంతో మిగిలిన ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేసి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,501 పోలింగ్ కేంద్రాలు, 36,99,743 మంది ఓటర్లు ఉన్నారని, ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 1,056 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. శేరిలింగంపల్లి, ఎల్.బీ.నగర్, రాజేంద్రనగర్, మహేశ్వరం వంటి పట్టణ నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటంతో మ్యాపింగ్ ప్రక్రియ సవాలుగా మారిందన్నారు. కొన్ని గ్రామాలు, పోలింగ్ కేంద్రాలు రెండు జిల్లాల పరిధిలో ఉండటంతో ప్రత్యేక సమన్వయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 63.53 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, గ్రామీణ నియోజకవర్గాల్లో మంచి పురోగతి నమోదవుతుండగా, పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ మ్యాపింగ్, అనామలీస్, డూప్లికేట్, నో మ్యాపింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు ఆగస్టు 10 వరకు గడువు పొడిగించడం జిల్లాకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. . ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభం నుంచి జిల్లాలో విస్తృత



అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక శిబిరాలు, ఫారం ఫిల్లింగ్ మేళాలు నిర్వహించడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. బీఎల్వోలతో మాట్లాడి ప్రక్రియ నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, ప్రజల స్పందన తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

# ఎంపీ వద్దిరాజు తన సన్నిహితులు స్వర్గీయ పాపన్న వినోద్ ముద్దుకు ఘనంగా నివాళులర్పించారు

**అక్షర కలం/ ఖమ్మం బ్యూరో :**



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర సన్నిహితులు,ప్రముఖ వాస్తుశిల్పి స్వర్గీయ పాపన్న వినోద్ ముద్దు సంవత్సరీకం (ప్రథమ వర్ధంతి) శనివారం జరిగింది.ఖైరతాబాద్ వెంకటరమణ కాలనీలోని ముద్దు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ,కుమార్తె డాక్టర్ గంగుల గంగాభవాని, కుమారుడు నిఖిల్ చంద్రలతో కలిసి హాజరై స్వర్గీయ వినోద్ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, జేన్నాయికోడే జగన్మోహన్,అనిల్,వేల్పుల దామోదర్,కొట్టి వెంకటేశ్వర్లు,అనుదీప్, వేల్పుల కుమారస్వామి తదితరులు వినోద్ చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు.

**పూర్తికాని కరకట్ట.పట్టణంలోకి ప్రవేశించిన గోదావరి వరద నీరు.**

**అక్షర కలం / భద్రాచలం**

భద్రాచలం పట్టణం సుభాష్ నగర్ కాలనీ శివారు ప్రాంతంలో చేపట్టిన కరకట్ట నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్, ఆరోపించారు. శనివారంపట్టణంలోని ముప్పు ప్రాంతాలను సిపిఐఎం పార్టీ బృందంపరిశీలించింది.


**తెలంగాణ ప్రభుత్వం**
**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌వారి కార్యాలయము (భూసేకరణ)**
**జోగులాంబ గద్వాల జిల్లా**
**ఫారం - 7, రూఢి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)**

**(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కుచట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)**

జిల్లా కలెక్టరు జోగులాంబ గద్వాల ప్రొసిడింగ్స్ నెం. బి/372/2025 తేది:09.06.2025.
ప్రత్యేక ఉపకలెక్టరు, (భూసేకరణ) జె.యల్.ఐ.పి లేఖ నెం.ఎ2/144/2017. తేది:06.06.2026.
జిల్లా రాజ పత్రం నెం. 18/2026 తేది:06.06.2026.

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జోగులాంబగద్వాల జిల్లా, గద్వాల మండలము పూడూర్ గ్రామము విస్తీర్ణము ఎ. 5.825 సెం.లు ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా అనగా Package No. 99(D) 3R Minor of D-19 Canal నిర్మాణ నిమిత్తము, అవసరమైయున్నదని భావించనైనది.

కావున జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల మండలము పూడూర్ గ్రామము విస్తీర్ణము ఎ.5.825 సెం.లు గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్టు నిర్మాణంనకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

| క్ర. స. | సర్వే నెం | భూమి విధం (పట్టా/ప్రభుత్వ ఇనాం మొ.) | భూమి రకం (మెట్ట/తరి మొ.) | భూ సేకరణ చేయు విస్తీర్ణం ఎ.సెం.లు | పేరు/చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు/రకం సంఖ్య కట్టడం రకం/విస్తీర్ణం చ.గజాలలో) |
|---|---|---|---|---|---|---|
| 1 | 1341 | లావణి పట్టా | మెట్ట | 0.225 | 1.తెలుగు మల్లయ్య తండ్రి చిన్న హనుమన్న<br>2.తెలుగు ఈదన్న తండ్రి చిన్న హనుమన్న<br>3.పసుల ఆంజనేయులు తండ్రి యర్ బీసన్న<br>4.శాంతగారి కృష్ణయ్య తండ్రి బజరన్న<br>5.కుర్వ రాఘవేంద్ర తండ్రి మునెన్న<br>6.పాలెం శ్రీను తండ్రి పాలెం నర్సింహులు<br>7.కుర్వ సుహాసిని భర్త కుర్వ ఆంజనేయులు<br>8.నర్సింహులు తండ్రి గోవిందు<br>అనుభవదారులు<br>1.రాఘవేంద్ర తండ్రి మునెన్న | లేవు |
| 2 | 1342 | పట్టా | మెట్ట | 0.95 | 1.కుర్వ లక్ష్మీదేవి భర్త జనార్దన్<br>2.పసుల అంజనేయులు తండ్రి యర్రా బీసన్న<br>3.కుర్వ రాఘవేంద్ర తండ్రి మునెన్ ఎ<br>4.గంటాల పావని భర్త గంటాల జైపాల్<br>5.పసుల బీసన్న<br>తండ్రి పసుల పెద్ద నర్సింహులు<br>6. పసుల కోదండరాములు<br>తండ్రి పసుల పెద్ద నర్సింహులు<br>7. రేణమ్మ భర్త సుంకన్న<br>అనుభవదారులు<br>1.కె. రాఘవేంద్ర తండ్రి మునెన్న<br>2.టి.ఆంజనేయులు తండ్రి యర్రా బీసన్న<br>3.జి.పావని భర్త జి.జైపాల్ | లేవు |
| 3 | 1343 | పట్టా | మెట్ట | 1.10 | 1.శాంతగారి రంగస్వామి తండ్రి పెంటన్న<br>2.శాంతగారి నర్సింహులు తండ్రిపెంటన్న<br>3.శాంతగారి జయన్న తండ్రివెంకటన్న<br>4.శాంతగారి బీసన్న తండ్రి పెంటన్న<br>అనుభవదారులు<br>1.ఎస్.రంగస్వామి తండ్రి పెంటన్న<br>2.ఎస్. బీసన్న తండ్రి పొంటన్న<br>3.ఎస్.జయన్న తండ్రి పెంటన్న | లేవు |
| 4 | 1345 | పట్టా | మెట్ట | 1.35 | 1. నీలిపల్లి రామచంద్ర రెడ్డి<br>తండ్రి వెంకట్రామి రెడ్డి<br>2. నీలిపల్లి చంద్రశేఖర్ రెడ్డి<br>తండ్రి రామేశ్వర్ రెడ్డి<br>3.ఎన్.అశోక్ కుమార్ రెడ్డి తండ్రి<br>ఎన్.రామచేంద్ర రెడ్డి<br>4.ఎన్.పల్లవి భర్త ఎన్.చంద్ర శేఖర్ రెడ్డి<br>5.ఎన్.సునీత భర్త ఎన్.రవి కుమార్ రెడ్డి<br>అనుభవదారులు<br>1.రామచంద్రారెడ్డి తండ్రి రామేశ్వర్ రెడ్డి<br>2.చంద్రశేఖర్ రెడ్డి తండ్రి రామేశ్వర్ రెడ్డి | పోమ్ ఆయిల్ తోట |
| 5 | 1351 | పట్టా | మెట్ట | 0.80 | 1.పాలెం వెంకట్రామి రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>2.పాలెం వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>3.పాలెం కృష్ణవర్ధన్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>4.పాలెం మాధవి భర్త గోపాల్ రెడ్డి<br>5.పాలెం పద్మ లత భర్త జగన్ మోహన్<br>6.పాలెం శ్రీదేవి భర్త సత్య రెడ్డి<br>7.పాలెం రాజ్ కుమార్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి<br>8.పాలెం పెద్దా రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>9.పాలెం సునీత భర్త జి.రంజిత్ రెడ్డి<br>అనుభవదారులు<br>1.పి.పెద్దా రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>2.గోపాల్ తండ్రి భీమ్ రెడ్డి | లేవు |
| 6 | 1352 | పట్టా | మెట్ట | 1.40 | 1.పాలెం గోపాల్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>2.పాలెం సత్య రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>3.పాలెం జగన్ మోహన్ రెడ్డి<br>తండ్రి భీమ్ రెడ్డి<br>4.పాలెం కృష్ణవర్ధన్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>5.పాలెం శివశంకర్ తండ్రి వెంకట్రామి రెడ్డి<br>6.పాలెం పద్మమ్మ భర్తశేషి రెడ్డి<br>7.పి.రాంభూపాల్ రెడ్డి తండ్రి మల్లా రెడ్డి<br>8.కాపు మునీశ్వరమ్మ భర్త కాపు మల్లా<br>అనుభవదారులు<br>1.మల్లా రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>2.జగన్మోహన్ రెడ్డి తండ్రి భీమ్ రెడ్డి<br>3.సత్య రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>4.వెంకట్రామి రెడ్డి తండ్రి శేషి రెడ్డి<br>5.పి.పెద్ద రెడ్డి తండ్రి శేషి రెడ్డి | లేవు |
| | మొత్తం విస్తీర్ణము | | | 5.825 | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జివనోపాది కోల్పోలేదు. కావున పునరావసం మరియు పునరుపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తల పెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోతమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు. పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టరు. జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

Sd/- **స్పెషల్ డిప్యూటీ కలెక్టర్** జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గద్వాల


Sd/- **అదనపు కలెక్టరు** జోగులాంబ గద్వాల జిల్లా

Sd/- **జిల్లా కలెక్టర్,** జోగులాంబ గద్వాల జిల్లా

DIPR RO:580/LA/PP-Publication/2026-27

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయం

## వెస్టిండీస్ చేతిలో 90 పరుగుల తేడాతో పాకిస్థాన్ చిత్తు

## డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాతాళానికి పాక్

వెస్టిండీస్ పర్యటనను పాకిస్థాన్ ఘోర పరాజయంతో ప్రారంభించింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో పాకిస్థాన్ శుభారంభం చేయలేకపోయింది. మంగళవారం ముగిసిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించిన వెస్టిండీస్ 90 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.పూర్తిగా పేస్ ఆధిపత్యం నడిచిన ఈ మ్యాచ్‌లో ఫాస్ట్ బౌలర్లే 40 వికెట్లు పడగొట్టారు. 211 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 120 పరుగులకే కుప్పకూలింది. వెస్టిండీస్ పేసర్ జైడెన్ సీల్స్(5/20) ఐదు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 311 పరుగులు చేయగా.. పాకిస్థాన్ 282 పరుగులకు ఆలౌటైంది.29 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన వెస్టిండీస్ 181 పరుగులకు ఆలౌటైంది. దాంతో పాక్ ముందు 211 లక్ష్యం నమోదు కాగా.. పాక్ ఛేదించలేకపోయింది. విదేశాల్లో పాకిస్థాన్‌కు ఇది వరుసగా 8వ ఓటమి. ఈ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో పాకిస్థాన్ పాతాళానికి పడిపోయింది.ఈ డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో ఇప్పటి వరకు 5 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన పాక్.. ఒకే ఒక్క విజయం, 6.66 విన్నింగ్ పర్సంటేజీతో అట్టడుగు స్థానంలో నిలిచింది. వెస్టిండీస్ 11 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 22.73 విజయాల శాతంతో 8వ స్థానంలో కొనసాగుతోంది. భారత్ 9 మ్యాచ్‌ల్లో 4 గెలిచి, ఒకటి డ్రా చేసుకొని 48.15 విన్నింగ్ పర్సంటేజీతో ఐదో స్థానంలో నిలిచింది. 8 మ్యాచ్‌ల్లో 7 విజయాలు, 87.50 విన్నింగ్ పర్సంటేజీతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉండగా..4 మ్యాచ్‌ల్లో మూడు విజయాలు, 75 విన్నింగ్ పర్సంటేజీతో సౌతాఫ్రికా రెండో స్థానంలో ఉంది. న్యూజిలాండ్ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు, 72.22 విన్నింగ్ పర్సెంటేజీతో మూడో స్థానంలో కొనసాగుతుండగా.. 4 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 58.33 విజయాల శాతంతో నాలుగో స్థానంలో నిలిచింది. డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో భారత్ అగ్రస్థానంలో నిలవాలంటే శ్రీలంకతో రెండు టెస్ట్ సిరీస్‌లతో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాపై విజయాలు సాధించాలి.

# ఆకట్టుకోలేకపోయిన బాబర్ ఆజం

వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసేసరికి పాకిస్థాన్ 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం 23 పరుగులకు ఔటవ్వగా.. షాన్ మసూద్ 88 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాదాపు మూడేళ్ల విరామం అనంతరం టెస్ట్ క్రికెట్లో పాక్ కెప్టెన్‌గా తిరిగొచ్చిన బాబర్ ఆజం.. బ్యాటింగ్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు రెండో రోజు ఆటలో బాబర్ ఆజం కేవలం 23 పరుగులకే ఔటయ్యాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి పాకిస్థాన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 48 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి.. ఆతిథ్య జట్టు కంటే ఇంకా 112 పరుగుల వెనుకబడి ఉంది.జులై 2023 తర్వాత తొలిసారిగా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం క్రీజులో మంచి ఫామ్ లో కనిపించాడు. బాబర్ ఆజం తన 38 బంతుల ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు కొట్టాడు. కానీ వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. బాబర్ ఆజం తన చివరి టెస్ట్ సెంచరీని దాదాపు నాలుగేళ్ల క్రితం కరాచీలో న్యూజిలాండ్‌పై సాధించాడు. బాబర్ ఆజం ఇప్పటివరకు 63 టెస్ట్ మ్యాచ్‌లలో 42.49 సగటుతో 4504 పరుగులు సాధించాడు, ఇందులో తొమ్మిది సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కెమర్ రోచ్ బౌలింగ్‌లో ఓపెనర్ అజాన్ ఒవైస్ డకౌట్ అవ్వడంతో పాకిస్థాన్‌కు పేలవమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత మాజీ కెప్టెన్ షాన్ మసూద్, ఇమామ్-ఉల్-హక్(63) రెండో వికెట్‌కు అద్భుతమైన 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షాన్ మసూద్ 137 బంతుల్లో 11 ఫోర్లతో 88 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా.. అప్పుడే క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ సల్మాన్ అఘా ఇంకా తన ఖాతా తెరవలేదు. అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 311 పరుగుల వద్ద ముగిసింది. వికెట్ కీపర్ షాయ్ హోప్ (92 పరుగులు), కావెమ్ హాడ్జ్ (84 పరుగులు) జట్టును బలమైన స్కోరుకు చేర్చారు. పాకిస్థాన్ తరఫున ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ అలీ అద్భుతంగా బౌలింగ్ చేసి 50 పరుగులకు 4 వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్ 63 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు.





# ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉండంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# చకచకా స్పిరిట్ షూటింగ్ పూర్తి

## వందరోజుల్లో పూర్తి చేసేలా ప్లాన్

టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం 'స్పిరిట్' గురించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం ఫిలింనగర్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్యాన్-ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్‌ను కేవలం 100 రోజుల్లోనే పూర్తి చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ ఇతర ప్రాజెక్ట్‌ల షూటింగ్స్‌లో సమాంతరంగా పాల్గొంటున్నప్పటికీ, 'స్పిరిట్' టీమ్ మాత్రం తమ ప్లానింగ్ పక్కాగా ఉండటంతో సినిమా అనుకున్న సమయానికే పూర్తవుతుందని పూర్తి విశ్వాసంతో ఉంది. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి సుమారు 40 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. మిగిలిన మేజర్ షెడ్యూల్స్ ఎక్కువగా హైదరాబాద్‌లోనే జరగనున్నాయి. ఇదిలావుంటే సందీప్ టీమ్ ప్లానింగ్ వలన ప్రభాస్ చేస్తున్న అత్యంత తక్కువ బడ్జెట్ సినిమా ఇదేనని తెలుస్తుంది. గత దశాబ్ద కాలంలో ప్రభాస్ చేసిన భారీ బడ్జెట్ సినిమాలతో పోలిస్తే 'స్పిరిట్' అత్యంత తక్కువ బడ్జెట్‌తో రాబోతుందని ఇప్పటికే టాక్ కూడా బయటకు పాకింది. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తనదైన మేకింగ్ స్టైల్‌తో ఈ చిత్రాన్ని మరింత పవర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తుండటంతో, బాక్సాఫీస్ వద్ద మరో సంచలనం సృష్టించడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.


### సింహాద్రి సన్నివేశంపై రాజమౌళి ఆసక్తికర వ్యాఖ్య

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత గుర్తింపు పొందిన భారతీయ దర్శకుల్లో ఒకరిగా నిలిచారు. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి చిత్రాలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇప్పుడు మహేష్ బాబు హీరోగా తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ వారణాసి తో మరోసారి ప్రపంచ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. విదేశాల్లో నిర్వహిస్తున్న ప్రమోషనల్ ఈవెంట్లలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఫ్రాన్స్‌లో జరిగిన ఓ ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి.. సినిమా నిర్మాణంలో ఎదురయ్యే సవాళ్ల గురించి మాట్లాడారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కించిన 'సింహాద్రి' చిత్రంలోని ఓ కీలక సన్నివేశాన్ని రాజమౌళి ప్రస్తావించారు. 'సింహాద్రి' సినిమాలో హీరో ఒక మంచి వ్యక్తిని చంపాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. సాధారణంగా హీరో చేత అలాంటి పని చేయించడం ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారనే సందేహాలు తన కుటుంబ సభ్యులు, టీమ్‌లో చాలామందికి ఉన్నాయని చెప్పారు. అయితే కథలో ఆ సంఘటన వెనుక బలమైన కారణం ఉందని, ఆ మంచి వ్యక్తిని హీరో చంపకపోతే వేలాది మంది అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని ఆయన వివరించారు.



# 8న గ్రాండ్‌గా టాక్సిక్ ట్రైలర్ లాంచ్ ప్లాన్

యశ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్'. ఈ సినిమా నుంచి భారీ అప్‌డేట్ సిద్ధమైంది. 'టాక్సిక్' చిత్రబృందం ఆగస్టు 8న బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్ లాంచ్‌ను ప్లాన్ చేస్తోంది. ట్రైలర్ లాంచ్‌కి ముందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేసి దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకోనున్నారు. యశ్‌తో పాటు ఐదుగురు హీరోయిన్లు హాజరుకానున్నారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించాలని నిర్మాణ సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.






# అఖిలభారత రైతు మహాసభలను జయప్రదం చేయండి,..మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

అక్షరకలం నల్లగొండ

నవంబర్‌లో నల్లగొండలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర చట్టం చేయకపోవడం, విద్యుత్ సంస్కరణలతో మోటార్లకు మీటర్లు పెట్టడం, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. వీటిని నిరసిస్తూ ఆగస్టు 10న మండల, పట్టణ కేంద్రాల్లో 'జైల్ భరో' కార్యక్రమం చేపట్టాలన్నారు.?ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగంలోనే



విద్యా, వైద్యం కొనసాగాలని, ప్రైవేటీకరణపై పోరాడాలని కోరారు. స్థానిక సమస్యలు, విద్యా-వైద్య లోపాలపై సర్వేలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం వేధింపులకు వివాహిత ఆత్మహత్య

### భర్తతో సహా నలుగురిపై కేసు నమోదు

అక్షర కలం : ?నార్కట్‌పల్లి

భర్త వేరే మహిళతో ఉన్న సంబంధాన్ని ప్రశ్నించినందుకు మానసిక వేధింపులకు గురై ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్కట్‌పల్లి మండలంలో విషాదాన్ని నింపింది. నార్కట్‌పల్లి ?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన గుర్రం రాజేశ్వరి (26)కి, మునుగోడు మండలానికి చెందిన రాజశేఖర్‌తో 2019లో వివాహమైంది. పెళ్లి సమయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులు నగదు, బంగారం, ద్విచక్ర వాహనం



మరియు గృహోపకరణాలను కట్నంగా సమర్పించారు. అయితే, పెళ్లయిన కొంతకాలం నుంచే అదనపు కట్నం తేవాలంటూ భర్త రాజశేఖర్, అత్తమామలు చంద్రమ్మ, లింగయ్య, ఆడపడుచు అరుణలు రాజేశ్వరిని శారీరకంగా, మానసికంగా వేధించడం ప్రారంభించారు. అంతేకాకుండా, భర్త రాజశేఖర్‌కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందని తెలిసి ప్రశ్నించినందుకు ఆమెపై దాడి చేసి, పిల్లలతో సహా పుట్టింటికి పంపించివేశారు అని తెలిపారు తెలిపారు. ఇటీవల కాలంలో కూడా రాజశేఖర్ ఫోన్ చేసి, విడాకులు ఇచ్చి మరో పెళ్లి చేసుకుంటాను, అడ్డొస్తే చంపేస్తాను అని బెదిరింపులకు పాల్పడినట్లు మృతురాలు తన కుటుంబ సభ్యులకు తెలిపిందని తెలియజేశారు ?ఈ నేపథ్యంలో శనివారం (ఆగస్టు 1) ఉదయం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి రాజేశ్వరి ఇంట్లో ఉరివేసుకుని కనిపించింది. వెంటనే ఆమెను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు అని తెలిపారు. ?మృతురాలి తల్లి శివరాత్రి ధనమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై విష్ణుమూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## త్వరితగతిన ఓటర్ల సవరణ ప్రక్రియ-- తహసీల్దార్ గుగులోతు దేవాసింగ్



అక్షరకలం నాంపల్లి

ఓటర్ల సవరణ ప్రక్రియను అత్యంత వేగంగా, త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ గుగులోతు దేవాసింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం బి.ఎల్.వో లు, బి.ఎల్.ఏ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు ముఖ్యమైన సూచనలు, సలహాలు అందించారు. పెండింగ్‌లో ఉన్న ఇన్యూమరేషన్ ఫారాలను వెంటనే పూర్తి చేసి ప్రక్రియను వేగవంతం చేయాలి. మరణించిన వారు, డబుల్ ఓట్లు ఉన్నవారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా నుండి తొలగించాలి. ఓటర్ల వివరాల్లో ఎలాంటి అక్షర దోషాలు లేకుండా సరిచూసుకోవాలి. అధికారులందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పరిధిలోని 'ఎఫ్ ఫారాలు' పెండింగ్ లేకుండా నివేదికలు సమర్పించాలి. ?ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ గోపరాజు, బి.ఎల్.వోలు ఎ. సునీత, ఎ. తెరిసా, ఎ. నాగలక్ష్మి, జె. రామలింగమ్మ, కె. సుగుణమ్మ, బి.ఎల్.ఏలు (జి. కిరణ్ శెట్టి, జి. రామేశ్వరరావు, కె. పాండు, నాగరాజ్, ఎన్. చంద్రమౌళి పాల్గొన్నారు.

## తాగునీరు ఇవ్వండి.. లేదంటే కదిలేదే లేదు

### ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై డబుల్ బెడ్‌రూమ్ వాసుల ధర్నా

### గంటల తరబడి నిలిచిన వాహనాలు.. స్తంభించిన ట్రాఫిక్

అక్షరకలం దేవరకొండ

కాలనీలో తీవ్రమైన తాగునీటి ఎద్దడిని నిరసిస్తూ దేవరకొండ పరిధిలోని 167వ జాతీయ రహదారి పక్కన ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నివాసితులు శనివారం రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో రాస్తారోకో, మహాధర్నా చేపట్టడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక రోజువారీ అవసరాలకు నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతోనే ధర్నాకు దిగాల్సి వచ్చిందన్నారు. నీటి సమస్యతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, అసంపూర్తిగా ఉన్న సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీ నిర్వహణను తక్షణమే దేవరకొండ మున్సిపాలిటీకి అప్పగించాలని కోరారు.

**అధికారుల హామీతో శాంతించిన నిరసనకారులు:**

విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సీఐ వెంకట్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడారు. తాగునీటి ఎద్దడిని, ఇతర సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ధర్నా విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



## కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి ఆదర్శం నేటికీ అనుసరణీయం-- నాంపల్లి చంద్రమౌళి



అక్షరకలం నాంపల్లి

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి వేడుకలను శనివారం నాంపల్లి మండల కేంద్రంలోని బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ..?పేదలకు తుపాకులు అందించి వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాట బాట పటించిన గొప్ప యోధుడు కృష్ణమూర్తి అని కొనియాడారు.?గ్రామగ్రామాన తిరుగుతూ కూలీ సంఘాలు ఏర్పాటు చేసి, రైతుకూలీల వేతనాలు పెంచేందుకు మరియు పంటలకు గిట్టుబాటు ధర సాధించేందుకు అనేక ఉద్యమాలు నడిపారని గుర్తుచేశారు.?ఆయన ఆదర్శవంతమైన జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, డివైఎఫ్ఐ నాయకులు పెరుమాండ్ల రాజు, నాంపల్లి పాల్గొన్నారు.

## నాంపల్లి మండలంలో 24 గంటల సర్ ప్రవాస్ అభియాన్



అక్షరకలం నాంపల్లి

?భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు నాంపల్లి మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింహా అధ్యక్షతన 24 గంటల సర్ ప్రవాస్ అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నర్సింహా పాల్గొని బూత్‌లను సందర్శించి, బి ఎల్ ఎ -2లు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.? ప్రతీ బూత్‌ను పార్టీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికీ చేరవేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరుమామిళ్ళ గిరి బాబు, వర్త్య శంకర్ నాయక్, పానగంటి మహేష్ గౌడ్, నాంపల్లి శంకర్, నాగిళ్ళ అంజనేయులు, రెడ్డి శంకర్, శక్తికేంద్ర ఇంచార్జ్‌లు, బూత్ అధ్యక్షులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కృతి పాఠశాలలో ఘనంగా 'మోడల్ బోనాలు', 'ఫ్రెండ్షిప్ డే' వేడుకలు

అక్షరకలం దేవరకొండ

స్థానిక కొండమల్లేపల్లిలోని 'సంస్కృతి ది స్కూల్' ప్రాంగణంలో 'మోడల్ బోనాలు' (ముందస్తు బోనాల పండుగ) మరియు 'ఫ్రెండ్షిప్ డే' వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పాఠశాల ప్రాంగణంలో సందడి వాతావరణాన్ని నింపాయి.

ఈ సంబరాలకు పాఠశాల డైరెక్టర్ కట్ట వెంకట్ రెడ్డి, కరెస్పాండెంట్ కట్ట శిరీష రెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సాంస్కృతిక ప్రతిభతో ఆకట్టుకున్న విద్యార్థులు:బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని చాటుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు వేసిన సాంప్రదాయ దుస్తులు, ప్రదర్శించిన నృత్యాలు, పాడిన పాటలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహం యొక్క విశిష్టతను, ఐక్యతను తెలియజేసే పలు కార్యక్రమాలను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ --- "విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం, వారిలో స్నేహభావం, సమైక్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు,



విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అందరికీ బోనాల పండుగ మరియు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్లారెడ్డిగూడెం వద్ద రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి స్వల్ప గాయాలు



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నార్కట్‌పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ?మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారం నరేష్, గాదె కళ్యాణ్ రెడ్డిలు స్కోడా కారు లో మిర్యాలగూడ నుండి హైదరాబాద్ వైపు బయలుదేరారు. ఉదయం సుమారు 5:30 గంటల సమయంలో ఎల్లారెడ్డిగూడెం సమీపానికి చేరుకోగానే, ముందుకు వెళ్తున్న ఒక లారీని ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కారు అదుపుతప్పి లారీ వెనుక మూల భాగాన్ని బలంగా ఢీకొట్టి రోడ్డుపై బోల్తా పడింది. ?ఈ తీవ్ర ప్రమాదంలో కారు నడుపుతున్న గాదె కళ్యాణ్ రెడ్డి తలకు, శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు అని తెలిపారు. కారులో ఉన్న అతని స్నేహితుడు మారం నరేష్ స్వల్ప గాయాలతో క్షేమంగా బయటపడ్డాడు. ?సమాచారం అందుకున్న వెంటనే నార్కట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్సై పి .విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు...

## ముర్రుపాలు బిడ్డకు శ్రీరామరక్ష

### పెద్దకాపర్తిలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ?వెలిమినేడు సెక్టార్ పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ మునుగోడు ప్రాజెక్ట్ సిడిపిఓ లావణ్య కుమారి సెక్టార్ సూపర్ వైజర్ నాగమణి హాజరై, తల్లిపాల ప్రాముఖ్యతను మహిళలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని సూచించారు. ముర్రుపాలలో ఉండే వ్యాధినిరోధక శక్తులు నవజాత శిశువును వివిధ రోగాల నుండి కాపాడుతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని అధికారులు స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, ఆయాలు మరియు సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగష్టు 01:

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిమట్టం, ప్రాజెక్టు సామర్థ్యం అంశాలను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో కలిసి జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01:**

బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామ్ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కె నిరోషా, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (ఎక్సైజ్) బి కృష్ణ తేజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టంపై ఏర్పాటు చేసిన ఒక్కరోజు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో బాలల హక్కుల పరిరక్షణ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో



విపరీతమైన పోకడలతో చిన్న వయసులోనే దారి తప్పుతున్నారని, సోషల్ మీడియా ప్రభావం సమాజంపై పడి పిల్లలలో సైతం చెడు ప్రవర్తన కలుగుతుందని తెలిపారు. పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలని, చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సమాజం పట్ల బాధ్యతలను తెలియజేయాలని అన్నారు. సమ సమాజ స్థాపనలో గురువుల పాత్ర అనిర్వచనీయమైనదని, పిల్లలు, కళాశాల యువత మద్యపానం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాధ్యతగా వారిని సన్మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చిన్నతనంలోనే మంచి అలవాట్లు పిల్లలకు నేర్పించాలని, గుడ్ టచ్ - బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు వారి హక్కుల గురించి వివరించడం జరుగుతుందని, జె జె, పోక్సో చట్టాలపై పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని, బాల కార్మికులను రక్షించి వారికి నిర్బంధ విద్య అందిస్తున్నామని తెలిపారు. లైంగిక వేధింపులు, దాడులకు గురైన బాధితులను గుర్తించడం, బాధితులకు చట్టాలపై అవగాహన కల్పించడం, బాలలపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. డిసిపి ఎ భాస్కర్ మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని, బాలల హక్కులను రక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, బాలలను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. షీ టీమ్స్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో వచ్చే అసాంఘిక అంశాలను నిరోధించి పిల్లలు చూడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు, బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు సహించవద్దు.. షీ టీమ్స్ ను ఆశ్రయించండి



**మందమర్రి, ఆగస్టు 01 అక్షర కలం:**

మహిళలు, బాలికలు సమాజంలో ఎదురయ్యే వేధింపులను సహించకుండా, షీ టీమ్స్ ను ఆశ్రయించాలని జిల్లా షీ టీం సభ్యులు సూచించారు. పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ బిసి గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ పర్యవేక్షణలో, జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమరవాణా, ట్రాఫిక్ నియమాలు, టి-సేఫ్ యాప్, షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ, హెల్ప్‌లైన్ నెంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శ్రవణ్, శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాలు,ప్రగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**అక్షర కలం సిద్దిపేట ఆగస్టు 01:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా మరియు కొన్ని పథకాలను సంయుక్తంగా అమలు చేస్తున్నాయని అవి క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేలా అధికారులు ఆయా పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, రైతు సంక్షేమం, ఉద్యానవనం, పశు సంవర్ధకం, మత్స్య సంపద పెంపు, గ్రామీణ అభివృద్ధి, పునరుత్పాదక ఎనర్జీ, మౌలిక వసతుల కల్పన, భూగర్భ జలాల పెంపు, గృహ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, మహిళలు మరియు మానవ వనరుల అభివృద్ధి సంబంధిత పథకాలు పారదర్శకంగా అమలై వాటి వలన పేద ప్రజలు లబ్ధి పొంది అభివృద్ధి చెందేల ప్రణాళిక బద్ధంగా పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన ధర్నా

జగిత్యాల ఆగస్టు 1 (అక్షర కలం) జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం స్థానిక తహసిల్ చేరస్తా వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొని ఆందోళన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజు విద్యార్థుల ను క్రిమినల్స్ అనడాన్ని ఖండిస్తున్నామని విద్యార్థులు అంటే ఇంత చులకనగా కనిపిస్తున్నార నీకు ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం సరికాదని ఉన్నారు విద్యార్థులు అంటే ఏంటో చూపిస్తామని రాబోయే రోజుల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దదించేంతవరకు పోరాటం చేస్తామని విద్యార్థులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒరగంటి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నారపాక అశోక్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటూక సదాశివ నాయకులు పూదరి పవన్, దిటి వెంకటేష్, వాకిటి తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి రాజు, దిలీప్, రిషి, వంశీ, నికిల్, సాగర్, మాధవ్, సూరజ్,శివ సాయి, సదవేని సతీష్ కుమార్ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## బేతిగల్ కల్వర్టుపై భారీ గుంతలు.. ప్రమాదాలకు ఆహ్వానం

**వీణవంక, ఆగస్టు 1 (అక్షర కలం):**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలోని ఊరు చెరువు మత్తడి వద్ద ఉన్న కల్వర్టు భారీ గుంతలతో ప్రమాదకరంగా మారింది. చినుకులు పడితే గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గం గుండా జగ్గయ్యపల్లి, జమ్మికుంట ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, గుంతల కారణంగా వాహనాలు దెబ్బతినడంతో పాటు ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొంటూ, కల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## పత్తి పంటలో వేరు కుళ్లు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ఇల్లందకుంట, ఆగస్టు 1 (అక్షర కలం):**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పత్తి పంటలో వేరు కుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టరు వెంకటేశ్వర్లు సూచించారు. తెగులు సోకిన మొక్కలు పై నుంచి కింద వరకు వాడిపోయి పూర్తిగా ఎండిపోతాయని తెలిపారు. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండాజిమ్ 1 గ్రాము చొప్పున లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ల వద్ద పోయాలని సూచించారు. అలాగే పొటాష్ ఎరువులు వినియోగించి, 19:19:19 లేదా 13:0:45 ఎరువులను 10 గ్రాములు లీటరు నీటికి కలిపి వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలని ఇల్లందకుంట వ్యవసాయ మండల అధికారి సూర్యనారాయణ సూచించారు..

## క్రీడాకారులు నైపుణ్యాలతో లక్ష్యాలను చేరుకోవాలి. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు క్రీడాకారులు నైపుణ్యాలను పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం గద్వాల మండలం వీరాపూర్ గ్రామంలోని ఎస్ఆర్ విద్యానికేతన్ లో జూలై 29న ప్రారంభమైన సీబీఎస్ఈ సౌత్ క్లస్టర్ (7వ) బాలుర వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ టోర్నమెంటులో పెద్ద ఎత్తున పాల్గొన్నప్పటికీ నిర్వాహకులు వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సమన్వయంతో పనిచేసి క్రీడలను విజయవంతం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి, విజేతలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ విభాగాల వారీగా విజేతలు, రన్నర్స్ కు కలెక్టర్ పతకాలు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ పాఠశాలల పరిశీలకులు శేషు, డైరెక్టర్ రాముడు, ప్రిన్సిపల్ గోన సునీత, ఇతర ఉపాధ్యాయులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.




## కేజీబీవీలో విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

విద్యార్థినుల సమస్యలపై ఆరా.. పౌష్టికాహారంలో నాణ్యత లోపించొద్దు

వర్షాకాలంలో పరిశుభ్రతే ప్రధానం.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నంచర్ల పాఠశాలలో ఏఐ--ఏఎక్స్ఎల్ ల్యాబ్ ప్రారంభం

**మహమ్మదాబాద్. ఆగస్టు 01.అక్షర కలం :**



మండల విద్యా వ్యవస్థపై పట్టు సాధించేందుకు మండల విద్యాధికారి రాజునాయక్ ఆకస్మిక తనిఖీలకు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన.. పాఠశాల నిర్వహణ, విద్యార్థినుల వసతులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. ఉదయం ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులతో మమేకమయ్యారు.

అనంతరం ఉపాధ్యాయినులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రగతిపై సమీక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు సమష్టి కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పరిశుభ్రతపై నిర్లక్ష్యం వద్దు

వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల ప్రాంగణంలో ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, భోజనం విషయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రాథమిక పాఠశాలల్లోనూ ఆకస్మిక పరిశీలన

అనంతరం మండల పరిధిలోని ముందలితాండ, నంచర్ల ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి రాజునాయక్.. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా స్థాయిని తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నంచర్లలో ఆధునిక విద్యకు శ్రీకారం

నంచర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సాంకేతిక ఆధారిత విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఆధారిత ఏఐ--ఏఎక్స్ఎల్ ల్యాబ్‌ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డితో కలిసి మండల విద్యాధికారి రాజునాయక్ ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు చేరువ చేయడం ద్వారా వారి ఆలోచనా శక్తి, సృజనాత్మకత, అభ్యసన సామర్థ్యాలను మరింత పెంచవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే.ఎం. నారాయణ, గ్రామ ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి మండలం సర్పంచ్ల ఫోరం ఏకగ్రీవం

**గద్వాల్ టౌన్ అక్షరకలం**

వడ్డేపల్లి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎ గోకారిని ఎన్నుకోవడం జరిగింది, వడ్డేపల్లి మండల కేంద్రంలో సర్పంచూలు అంతా సమావేశమై సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులుగా కోయిల్దిన్నె సర్పంచ్ గోకారి ని ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షులుగా +. సువర్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా +.రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్పంచులు నగేష్ యాదవ్, .వెంకటేష్ , శీను గౌడ్, శేఖర్, తిక్కయ్య, వరదరాజ్, పాల్గొనడం జరిగింది



# పచ్చని కాపురాల్లో చిచ్చు పెడుతున్న బెల్ట్ షాపుల దందా..

**- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం**

**- 24 గంటలు అందుబాటులో మద్యం**

**- పత్తాలేని ఎక్సైజ్ అధికారులు**

**కొల్చారం, ఆగస్టు 01(అక్షర కలం):**

మద్యం మహమ్మారి పచ్చని కుటుంబాలను చిన్న భిన్నం చేస్తుంది. ఊరూరా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు ప్రజల్ని ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. వచ్చని సంసారాల్లో మద్యం భూతం చిచ్చు పెడుతుంది. కొల్చారం మండలంలో గ్రామాలలో బెల్లు షాపుల దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న ట్లు స్థానికుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో అక్రమంగా మద్యం విక్రయా లు జోరుగా కొనసాగుతున్నాయి. అధికారికంగా మండల కొల్చారం మండలంలో మూడు మద్యం దుకాణాలు ఉన్న ప్పటికి కొన్ని గ్రామాల్లో చిన్న చిన్న కిరాణా దుకాణాల్లో , బజ్జీల దుకాణాల్లో బెల్లు షాపులు నడుస్తున్నాయని స్థానికులు అంటున్నారు.

**- రాత్రి వేళల్లో జోరుగా అక్రమ వ్యాపారం...**

ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ అక్రమ మద్యం వ్యాపారం ఎక్కువగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొంత మంది వ్యక్తులు మద్యం బాటిళ్లను పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి గ్రామాల్లోని మద్యం ప్రియులకు 'నైంటీ, క్వార్టర్లుగా విక్రయిస్తూ అధికలాభాలు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో బాటిల్ పై అధిక ధరలు వసూలు చేస్తూ బెల్టు దందాను లాభాల వ్యాపారంగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరికొందరైతే వివిధ రకాల మద్యం ఫుల్ బాటిల్ తీసుకువచ్చి 'నైంటీ అమ్ముకుంటూ ఫుల్ బాటిల్లో మద్యం సగం అయి పోగానే తిరిగి అందులో నీళ్లు లేక చీప్ క్వాటర్లు కలుపుతున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు.

**- యువత భవిష్యత్తుపై ప్రభావం..**

గ్రామాల్లో బెల్టు షాపులు పెరగడం వల్ల యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీ సంపాదనలో సగం మద్యానికే ఖర్చు చేస్తుండడంతో కుటుంబాల్లో ఆర్థిక



ఇబ్బందులు తలెత్తుతున్నాయని మహిళలు అంటున్నారు. మద్యం మత్తులో ఇంట్లో చిన్న చిన్న గొడవలు జరుగుతుండటంతో కొన్ని చోట్ల కుటుంబ కలహాలు కూడా పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్......

మండలంలో వివిధ గ్రామాలలో విచ్చలవిడిగా కొనసాగుతున్న బెల్టు షాపుల దందాపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టి గ్రామాల్లో శాంతియుత వాతాపరణం నెలకొల్పాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

**- సీసా వేరు... మందు వేరు.....**

మండలంలోని కొన్ని గ్రామాల్లో కల్తీ మద్యం అమ్మకం. జరుగుతున్నట్లు సమాచారం. మద్యం సీసా లేబుల్ ఒకటి ఉండగా అందులో మద్యం మాత్రం వేరే ఉంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నిష్ణాతులైన వ్యక్తుల ద్వారా మద్యం సీసా మూతలు తీసి స్పిరిట్, తక్కువ ధర ఉన్న మద్యం అందులోకి పోస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదంతా కొందరు బెల్ట్ షాప్ యజమానుల ఆధ్వర్యంలోనే జరుగుతు న్నట్లు ప్రచారం జరుగుతోంది.

**- పత్తా లేని ఎక్సైజ్ అధికారులు.....**

మండలంలో బెల్ట్ షాపులు సంఖ్య రోజురోజుకి పెరుగుతోన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. బెల్ట్ షాపుల ఆగడాల్ని అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసు శాఖ అంచనా మేరకు పని చేయట్లేదని షాపులు నిర్వహిస్తున్నారన్న పూర్తి సమాచారం ఎక్సైజ్ అధికారుల వద్ద ఉన్నప్పటికి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్లు భారీగా అందుతుండ టం వల్లే ఉదాసీనత చూపెడుతున్నారని మండలంలో బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పుట్టగొడుగుల్లా వెలుస్తోన్న బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ఆడపిల్లలు కోరుతున్నారు.

## జలాల్పూర్ గ్రామంలో గ్రామ సభ....

**- మల్టీపర్పస్ వర్కర్స్ కు యూనిఫామ్ అందజేత....**



**కొల్చారం, ఆగస్టు 01(అక్షరకలం):**

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశాల మేరకు అల్పపీడన ప్రభావంతో ఏర్పడిన భారీ వర్షాల కారణంగా జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. కొల్చారం మండలంలోని నాయిని జరాల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ లంబాడి దేవి సింగ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ నాయిని వెంకట నరసింహులు పంచాయతీ కార్యదర్శి మౌనిక అధ్యక్షతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మధ్య గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యం, నీటి సరఫరా, స్ట్రీట్ లైట్స్ మరియు కేంద్రం నుంచి వచ్చే స్పెషల్ గ్రాంట్స్ గురించి డ్రైనేజీలు మురికి కాలువలు గురించి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ కి యూనిఫామ్ సర్పంచ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మధులత, గంగ స్వామి, ప్రసాద్, రమేష్, మరియుప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, ఆశ వర్కర్ నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, నాయకులు కిష్టయ్య, ఏసురాజు, ప్రభాకర్, మల్టీపర్పస్ వర్కర్స్ ప్రభుదాసు, శ్రీహరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత ఆలయ హుండీ ఆదాయం రూ.63,450

**జమ్మికుంట, ఆగస్టు 1 (అక్షర కలం):**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చందరాజు, కోశాధికారి అయిత యుగేందర్ ఆదేశాల మేరకు స్థానిక భక్తులు, పురోహితుల సమక్షంలో హుండీని తెరిచి లెక్కించారు.హుండీ లెక్కింపు అనంతరం కమిటీ సభ్యుడు అయిత మోహన్ మాట్లాడుతూ, 2025 జనవరి 11 నుంచి 2026 ఆగస్టు 1 వరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ.63,450 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు రేవూరి వసంత్ శర్మ, రేవూరి రతన్ శర్మ, రేవూరి సాగర్ శర్మ, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మల్లన్న, అయిత మల్లికార్జున్, కొక్కుల రమేష్, యాద శ్రీధర్, భూపతి సంతోష్‌తో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో 60 అంగన్వాడీ టీచర్ పోస్టులకు నోటిఫికేషన్




**కరీంనగర్, ఆగస్టు 1 (అక్షర కలం):**

కరీంనగర్ జిల్లాలోని పలు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 60 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి తెలిపారు. గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టులో 20, హుజూరాబాద్‌లో 16, కరీంనగర్ రూరల్‌లో 16, కరీంనగర్ అర్బన్‌లో 8 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మహిళలు మాత్రమే అర్హులని, సంబంధిత అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీ లేదా పట్టణ వార్డు/డివిజన్‌కు స్థానికురాలై ఉండాలని పేర్కొన్నారు. 2026 జూలై 1 నాటికి 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఖాళీలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానం తదితర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం

**రాజన్న సిరిసిల్ల: అక్షర కలం**



హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ గారికి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి.పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి.మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

## ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**రాయికల్ ఆగస్టు 1 (అక్షర కలం)**

రాయికల్ మం. ఉప్పుమడుగ కస్తూర్బా గాంధీ (బాలికల) పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల తీరును పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు అని జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని



హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారి బోధన స్థితిగతులను ప్రత్యేకంగా పరిశీలించారు. తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా/ లేదా అనే విషయాన్ని పిల్లలను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యతతో కూడిన సరుకులు అందించాలని తెలిపారు.పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి, శానిటేషన్ చేయించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి ఆగష్టు 31 లోగా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో డి.ఈ.వో. కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో చిరంజీవి, ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి

**సర్వీస్ రోడ్ల గుంతలు వెంటనే పూడ్చాలి.. వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**బాలానగర్, రాజాపూర్‌లో నిర్మాణ పనులను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ డి.జానకి**

**మహబూబ్ నగర్ బాలానగర్/రాజాపూర్. ఆగస్టు 01.అక్షర కలం :**

జాతీయ రహదారి-44పై బాలానగర్ మండల కేంద్రం, రాజాపూర్ వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ల పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



ఆదేశించారు. శనివారం ఆమె ఆయా ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి నిర్మాణ పనులతోపాటు సర్వీస్ రోడ్ల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.

ఫ్లైఓవర్లకు ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను ఎస్పీ కాలినడకన పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలు, బురద కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించారు. సర్వీస్ రోడ్ల దుస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆమె.. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చాలని కాంట్రాక్టర్ ప్రతినిధులకు స్పష్టం చేశారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వీస్ రోడ్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు, ప్రమాదాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు, రహదారి భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు.

ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ నిర్మాణ ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రాకపోకలను క్రమబద్ధీకరించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు.

ఈ పరిశీలనలో జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, బాలానగర్ ఎస్సై నరేందర్‌రెడ్డి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 80 మంది చిన్నారులకు 'ముస్కాన్'.. భద్రతకు భరోసా!

**బాల కార్మికులు, విద్యకు దూరమైన పిల్లల గుర్తింపు.. రక్షణ**

**79 కేసుల నమోదు.. ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది చిన్నారులకూ విముక్తి**

**నెలరోజుల పాటు అంకితభావంతో పనిచేసిన పోలీసు, చైల్డ్‌లైన్ బృందాలకు ఎస్పీ డి.జానకి అభినందనలు**




మహబూబ్‌నగర్. ఆగస్టు. 01.అక్షర కలం : బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, చిన్నారుల అక్రమ రవాణా, విద్యకు దూరమైన పిల్లల గుర్తింపే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--ుXX విజయవంతమైంది. జిల్లా వ్యాప్తంగా పోలీసు, మహిళా శిశు సంక్షేమం, చైల్డ్‌లైన్ తదితర శాఖల సమన్వయంతో నెలరోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 80 మంది చిన్నారులను రక్షించినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నోడల్ అధికారి, అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం పర్యవేక్షణలో ఆపరేషన్ నిర్వహించినట్లు ఎస్పీ వెల్లడించారు. రక్షించిన 80 మందిలో 76 మంది బాలురు, నలుగురు బాలికలు ఉన్నారని తెలిపారు. వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది చిన్నారులను సైతం గుర్తించి రక్షించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా 79 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. రక్షించిన చిన్నారులను సంబంధిత అధికారుల సమక్షంలో వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటనతో పాటు పిల్లలను విద్యకు దూరం చేసే చర్యలపై జిల్లా పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని చెప్పారు. 'ప్రతి చిన్నారి హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత' అని ఎస్పీ పేర్కొన్నారు. బాల కార్మికులు లేదా ప్రమాదంలో ఉన్న చిన్నారులు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు, డయల్--100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ ఆపరేషన్ ముస్కాన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి చిన్నారికి సురక్షితమైన, విద్యతో కూడిన భవిష్యత్తు అందేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

అంకితభావానికి అభినందనలు

మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్--ుXXను విజయవంతం చేయడంలో నెలరోజుల పాటు అంకితభావంతో పనిచేసిన డివిజనల్ బృందం ఎస్ఐ లెనిన్, ఏఎస్ఐ విలియం మార్క్, పీసీ శ్రీహరి, ప్రతినిధులను ఎస్పీ డి.జానకి ప్రత్యేకంగా అభినందించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955